
ప్రజాజ్యోతి
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
శుక్రవారం 28-11-2025 | పేజీలు: 16

## సలుగుపల్లి కాంప్లెక్స్ లోని ప్రభుత్వ గిరిజనప్రాథమిక పాఠశాలలుసమస్యల వలయం




10లో




# పదకొండు దాటినా ఖాళీ కుర్చీల దర్శనమే..

- సమయపాలన పాటించని మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది
- మంత్రి ఇలాకాలో మారని అధికారుల తీరు
- స్థానికంగా వెల్లు వెతుతున్న విమర్శలు

2లో

**చెన్నూరు నవంబర్ 27(ప్రజాజ్యోతి)**

స్థానిక ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పటికీ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తూ సమయపాలన పాటించని కోటపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది నిర్వాకం ఆలస్యంగా వెలుగు చూసింది. పంచాయతీ ఎన్నికల కోడ్ నేపథ్యంలో పలువురు స్థానికులు వివరాల కోసం మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించగా ఖాళీ కుర్చీలే దర్శనం ఇవ్వడంతో అధికారుల నిర్వాకాన్ని సామజిక మాధ్యమం ద్వారా ఫోటోల రూపంలో ప్రసారం చేయగా అధికారుల తీరుపై స్థానికులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. పదకొండు దాటినా నిత్యం కార్యాలయమంతా ఖాళీ కుర్చీలే దర్శనం ఇస్తాయని, గత కొంత కాలంగా సీనియర్ అసిస్టెంట్ తో పాటు మరో అటెండర్ విధులకు గైర్హాజరువుతుండగా, మిగిలు సిబ్బంది సైతం ఎంపీడీవోను మచ్చిగ చేసుకొని విధుల్లో ఇష్టానుసారంగా వ్యవహారిస్తున్నారని, మారుమూల ప్రాంతం అయిన కారణంగా అధికారుల పర్యవేక్షణ కరువై కార్యాలయంలో ఇలాంటి దుస్థితి నెలకొందని, స్థానిక ఎన్నికల నేపథ్యంలో మంత్రి ఇలాకాలో బాధ్యతాయుతమైన అధికారులు ఇలా వ్యవహరించడం సబబు కాదని, ఇప్పటికైనా

# గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలీస్ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా ప్రజలకు ప్రశాంత వాతా వరణంలో ఎన్నికల నిర్వహణ చేపట్టాలి
- ప్రజలు, పోలీసులు ఎన్నికల ని య మావళి కచ్చితంగా అమ లు చేయాలి
- సవస్యలు సృష్టించే వారిని బైండోవర్ చేసి కట్టడి చేయాలి
- గ్రామాలను సందర్శిస్తూ ఎన్నిక ల నియమావళి పై అవగాహన కల్పించాలి
- సమస్యాత్మక ప్రాంతాలు, స మాచార వ్యవస్థ లేని షాడో ప్రాంతాలను గుర్తించాలి
- ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష
- నెలవారి నేర సమీక్ష సమావేశం గ్రామపంచాయతీ ఎన్నికలకు పూర్తిగా సంసిద్ధమైన జిల్లా పో లీసు శాఖ
- 50 వేల కంటే ఎక్కువ నగదు తరలిస్తే సరైన పత్రాలు కలిగి ఉండాలి : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

2లో

# దహెగాం మండలంలో ఆన్‌లైన్ బెట్టింగ్ గ్యాంగ్‌పై టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడి

**ఐదుగురు అరెస్ట్, రూ. 65,270 నగదు స్వాధీనం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్**



**సిర్పూర్ (టి) నవంబర్ 27, ప్రజాజ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియోజకవర్గంలోని దహెగాం మండలంలో అక్రమంగా కొనసాగుతున్న ఆన్లైన్ బెట్టింగ్ కార్యకలాపాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో స్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ ఎస్సై రాజు కందూరి, పోలీస్ సిబ్బంది మహమూద్, విజయ్,రమేష్, శేఖర్ లతో కలిసి ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి,వారి వద్ద నుండి రూ. 65,270 నగదు తో పాటు ఇతర సామాగ్రిని స్వాధీనం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాణా ప్రతాప్ అన్నారు. జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో అక్రమ బెట్టింగ్లు, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు కఠిన చట్టరీత్య చర్యలు తీసుకున్న బడతాయని స్పష్టం చేశారు. టాస్కోర్స్ సిఐ రానా ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారందహెగాం మండలంలోని ఐనాం గ్రామ శివార్లలో కొంత మంది యువకులు 'టోకెన్ పద్ధ తిలో' కొత్తరకం ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం అందడంతో టాస్క్ఫోర్స్ సిబ్బందితో కలిసి మెరుపు దాడి నిర్వహించామని అన్నారు. నిందితులు 1 నుండి 100వరకు గలటోకెన్లను ఉపయో గించి ఈ జూదాన్ని నిర్వహిస్తున్నా రని అన్నారు.వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్,టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల్లో లైవ్ వీడియోలు పోస్ట్ చేస్తూ, తమ టోకెన్లకు పెద్ద మొత్తంలో ప్రైజ్ మనీ వస్తుందని ప్రజలను నమ్మించి పెద్ద మొత్తంలో లాభాలు వస్తాయనే ఆశ చూపించి వారి నుండి డబ్బులు వసూలు చేస్తు న్నారని అన్నారు.ప్రతి టోకెన్‌ను సుమారు రూ. 1000 చొప్పున అమ్ముతున్నారని తెలిపారు. వారి వద్ద నుండినగదు: రూ. 65,2705 మొబైల్ ఫోన్లు స్టీల్ బాక్స్ టోకెన్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు.పెరుగు వినోద్,గోమసా హరీదాస్,జుమ్మిడి వసంత్, కొండ గుర్ల నాగేందర్,దుర్గం వెంకటేశ్. అరెస్టు చేసామని తెలిపారు. ఈ దాడిలో సీఐ రాణా ప్రతాప్‌తో పాటు ఎస్ఐ రాజు కందూరి, పోలీసు సిబ్బంది మహ్మూద్, విజయ్, రమేష్, శేఖర్ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ మహాలక్ష్మి 4వ వార్షికోత్సవం

**ఖానాపూర్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి ):** భక్తాదులతే పునర్ నిర్మించిన ఖానాపూర్ పట్టణంలోని శ్రీ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయం శివాజీ నగర్ తిమ్మాపూర్ 4వ వార్షికోత్సవం ఘనంగా గురువారం జరిగింది ఆలయ అర్చకులు పిస్పాటి రేవంత్ శర్మ ఆధ్వర్యంలో సంతోష్ శర్మతో పాటు సంతోష్ శర్మ తంబి నందు ఆచార్యతో పాటు పలువురు పండితుల బృందం అమ్మవారికి సుప్రభాత సేవ ప్రత్యేక పూజలతో పాటు చండీ హెూమం అనంతరం మధ్యాహ్నం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బక్క శెట్టి లక్ష్మన్, గౌరవ అధ్యక్షులు.. కారింగుల. గోపాల్ కిషన్ ప్రధాన కార్యదర్శి ద్యావతి.రాజేశ్వర్, కోశాధికారి కారంగుల రాములు, ఉప కోశాధికారి పుష్పాటి వెంకటప్పయ్య ఉపాధ్యక్షులు గుగ్గిళ్ళ. రాజేందర్ గౌడ్, మంత్ర రాజ్యం దేవేందర్ ఆకుల శ్రీనివాస్, కరిపే శ్రీనివాస్, బక్కశెట్టి .కిషోర్.. మదిరేవెంకట మహేంద్ర గోడ పురం సందీప్ శంకర్ రాజన్న సల్ల జలంధర్ గంజి నరసయ్య. తో పాటు



అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మహాలక్ష్మి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు ఖ మహాలక్ష్మి వార్షికోత్సవంలో భాగంగా మాజీ ఏపీపీఎస్ సభ్యులు పైడిపల్లి రవీందర్రావు టిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ అసెంబ్లీ ఇంచార్జ్ జాన్సన్ నాయక్ మాజీ మార్కెట్ చైర్మన్ కల్వకుంట్ల నారాయణ లు పాల్గొన్నారు

# ఎస్టి హాస్టల్ ఆకస్మిక తనిఖీ

**బోథ్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని ఎస్టి హాస్టల్ ను గురువారం ఐటీడీఏ ఏటి డబ్బు ఓ సు శాంతన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల హాస్టల్ ఆహారంలో కొందరు విద్యార్థులుతినే సమయంలో అన్నంలో పురుగులు వస్తున్నాయని ఆరోపిస్తూ విషయాన్ని బయట వ్యక్తులకు తెలిపారు. దీంతో వారు విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై దృష్టి సారించిన అధికారులు ఏటి డబ్బు ఓ హాస్టల్లో తనిఖీ లు చేపట్టారు. ముఖ్యంగా ఆహార పదార్థాలను, వంట గదిని పరిశీలించి పలు సూచనలు చేశారు. అంతేకాకుండా అక్కడ విద్యార్థులను పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇదే విషయమై ప్రజాజ్యోతి అధికారిని వివరణ కోరగా ఇటీవల కొందరి విద్యార్థులకు అన్నంలో పురుగులు వచ్చాయన విషయాన్ని ఆరోపించినట్లుగా పేర్కొన్నారు. దీంతో విద్యార్థుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నట్లుగా చెప్పారు. నివేదికను ఐటిడిఏ పిఓ దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. అవసరమైతే ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో చేపట్టి విద్యార్థుల ఆరోపించిన విషయం దృష్టిలో ఉంచుకొని



తనిఖీలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మెజార్టీ విద్యార్థులకు అన్నంలో పురుగులు వచ్చినట్లుగా ఆరోపణలు మాత్రము చేయలేదని. కేవలం ఇద్దరు ముగ్గురు విద్యార్థులు మాత్రమే ఈ విషయాన్ని ప్రధానంగా ఆరోపిస్తున్నట్లుగా చెప్పారు. ఏదేమైనా ఈ ఆరోపణలపై దృష్టి సారిస్తామని తెలిపారు. భవిష్యత్తులో ఎప్పుడైనా హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేయనున్నట్లు తెలియజేశారు. విద్యార్థుల ఆరోపణలు ఎక్కడ రుజువు కనిపించలేదని కొట్టి పారేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఊపందుకున్న నామినేషన్ లు సిరికొండ లో ముగ్గురు నామినే షన్ ల దాఖలు

**సిరికొండ, నవంబర్ 27, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలంలో నామినేషన్ల ప ర్వ ము ఉపందుకుంది తొలి రో జునే పోటాపోటీగా నామి నేష న్ల దాఖలు చేశారు. సర్పంచ్ పదవుల కోసం మూడు పార్టీల నాయకులు ఆర్భాటం గా నామినేషన్లు వేశారు. సిరి కొం డ మండల కేంద్రంలో సర్పంచ్ పదవి కోసం కాంగ్రెస్ పార్టీ మ ద్దతు తో బొడ్డు దత్తాత్రేయ, బి ఆర్ ఎస్ పార్టీ మద్దతుతో మాజీ సర్పంచ్ ఓరుగంటి పెం టన్న, బిజెపి పార్టీ మద్దతు ని స్తున్న యువకుడు కత్తెర్ల మహే ష్ లు నామినేషన లు దాఖలు చేశారు. ఇదిలా ఉండ గా మం డలం లోని పలు గ్రామాలలో వార్డ్ మెంబర్లకు సైతం నామి నేషన్లు దాఖలు అయినట్లు స మాచారం.



**రాయిగూడ గ్రామపంచాయతీ సర్పంచ్ కు ఏకగ్రీవ ఎన్నికకు తీర్మానం**

సిరికొండ మండలంలోని రా యిగూడ గ్రామపంచాయతీకి ఏకగ్రీవంగా సర్పంచ్ ను ఎన్ను కోనున్నట్లు గ్రామస్తులు తెలిపా రు. ఈ మేరకు బుధవారం గ్రా మస్తులంతా సమావేశమై వి ద్యావంతుడు, యువకుడు, టి ఆర్ఎస్ పార్టీ నాయకులు పెందూర్ లక్ష్మణరావును ఎన్నుకుంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు గ్రామంలో ఎవరు కూడా పోటీ పడవద్దని వార్డు మెంబర్ లు, సర్పంచ్ పదవులను ఏకగ్రీవం చేస్తూ పదవులను ఏకగ్రీవ చేస్తూ తీర్మానం చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు ఇదిలా ఉండగా మండలంలో ఆదర్శంగా నిలిచారు.



# ఖానాపూర్ పాత తాలూకాలో మొదటి రోజు 52 సర్పంచులు 19 వార్డు సభ్యుల నామినేషన్

ఖానాపూర్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి) స్థానిక సంస్థల సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికల గురువారం జరిగిన మొదటి రోజు నామినేషన్లలో ఖానాపూర్ పాత తాలూకాలో 52 మంది సర్పంచులకు 19 మంది వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు చేశారు మండలాలవారిగా ఖానాపూర్ 16 మంది సర్పంచులు 7 వార్డు సభ్యులు కడెం మండలానికి 22 మంది సర్పంచులు 9 మంది వార్డు సభ్యులు దస్తురాబాద్ మండలానికి 6 సర్పంచులు 3 వార్డు సభ్యులు పెంబి మండలనికి8 మంది సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేయగా నామినేషన్ లు వేయగ వార్డు సభ్యులకు ఎవరు నామినేషన్ చేయలేదు సంబదిత ఎన్నికల అధికారులు వివరాలను తెలియజేశారు ఏది ఏమైనా మొదటి రోజు కూడా అత్యంత ఉత్సాహంతో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం గమనార్హం

# అనారోగ్య సమస్యలతో యువకుడు మృతి

**సారంగాపూర్, నవంబర్ 27,ప్రజా జ్యోతి :** ఆదిలాబాద్ జిల్లా నేరడికొండ గ్రామానికి చెందిన అల్వే చరణ్ (25) అనుమానాస్పదస్థితిలో మరణించాడు. సారంగాపూర్ మండలం మహబూబ్ ఘాట్ దగ్గరలో అతను మృతదేహంగా కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. చరణ్ గత



కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు. అలాగే పెళ్లి సంబంధాలు కుదరడం లేదన్న నిరాశతో ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ నెల 26 తేదిన మధ్యాహ్నం నిర్మల్ వెళ్తాను అని ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి తిరిగి రాలేదని అతని సోదరుడు సాయికుమార్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నమని ఎస్సై శ్రీకాంత్ అన్నారు.

# గుడుంబా అమ్మకం దార్ల తహసిల్దార్ ఎదుట బైండోవర్

**ఖానాపూర్ నవంబర్ 27 ( ప్రజా జ్యోతి ) :** ఖానాపూర్ మండలంలో ఎక్సైజ్ శాఖ నిబంధనలను ఉల్లంఘించి గుడుంబా విక్రయిస్తున్న పలువురిని తాసిల్దార్ సుజాత రెడ్డి ఎదుట ఎక్సైజ్ శాఖ అధికారులు బైండోవర్ చేశారు గురువారం తాసిల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేసిన సందర్భంగా తాసిల్దార్ గుడుంబా నేరస్తులను హెచ్చరించారు ఇలాంటి నేరాలకు పాల్పడితే చట్టపైన కఠిన చర్యల తో పాటు ప్రభుత్వ ఫలాలు దరి చేరవని తెలిపారు చట్ట వ్యతిరేక విధానాలకు పాల్పడకుండా సన్మార్గంలో నడవాలని అన్నారు బైండోవర్లో పురుషులతో పాటు మహిళలు కూడా ఉన్నారు



# పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీ నిర్వహణ

**జిల్లా ఎన్నికల పరిశీలకులు అయేషా మస్రత్ ఖానం**

నిర్మల్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలంలోని వడ్యాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం అధికారులను ఆదేశించారు. గురువారం లక్ష్మణచందా మండలంలోని వడ్యాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పంచాయితీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశీలకులు, కలెక్టర్ ఇక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. పరిశీలకులు మాట్లాడుతూ, హెల్ప్ డెస్క్ లో సిబ్బంది అందుబాటులో ఉంటూ, అభ్యర్థులకు సమాచారం ఇవ్వడంలో సహాయపడాలన్నారు. అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా, ప్రశాంతంగా పూర్తి చేయాలని వివరించారు.

**కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ**

నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎటువంటి లోటుపాట్లు



లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి అన్ని రకముల ఫారములను తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రోజువారీగా నామినేషన్లకు సంబంధించి వివరాలన్నింటినీ తమకు అందజేయాలని వివరించారు. ప్రతిరోజు దాఖలు అయిన నామినేషన్ల పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, ఎన్నికల అధికారులు, సిబ్బంది, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిమ్స్ ఆసుపత్రిలో రవీందర్‌ను పరామర్శించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ

**?యూనియన్ తరఫున పూర్తి అండగా ఉంటామని భరోసా**

**త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్ష**

**?సారంగాపూర్, నవంబర్ 27,ప్రజా జ్యోతి:** ఆంధ్రజ్యోతి నిర్మల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) నిర్మల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్ మోకాలి చిప్ప శస్త్రచికిత్స నిమిత్తం నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. ఈ విషయం తెలుసుకున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కే. విరాహత్ అలీ, గురువారం సాయంత్రం ఆసుపత్రిని సందర్శించి రవీందర్‌ను పరామర్శించారు. ?రవీందర్ ఆరోగ్య పరిస్థితి, శస్త్రచికిత్స వివరాల గురించి ఆసుపత్రి వైద్యులను, సిబ్బందిని విరాహత్ అలీ అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లాలో సీనియర్ జర్నలిస్టుగా, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడిగా రవీందర్ పాత్ర, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని ఈ సందర్భంగా విరాహత్ అలీ కొనియాడారు. ఆపరేషన్ అనంతర చికిత్స, తదుపరి రికవరీకి ఎలాంటి అవసరమున్నా, ఆర్థిక సహాయం లేదా ఇతర ఆసుపత్రి సంబంధిత అవసరాలు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని రవీందర్‌కు ఆయన సూచించారు. యూనియన్ తరఫున అన్ని విధాలా అండగా ఉంటూ, సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.



?ఈ సందర్భంగా విరాహత్ అలీ మాట్లాడుతూ, టీయూడబ్ల్యూజే తమ సభ్యులకు ఆరోగ్య పరమైన ఆపద సమయాల్లో తోడుగా నిలబడాలనే లక్ష్యంతో పనిచేస్తుందని, జర్నలిస్టుల ఆరోగ్య సంక్షేమానికి యూనియన్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రవీందర్ త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు. ?ఈ పరామర్శ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు, హైదరాబాద్ స్థానిక జర్నలిస్టుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు చేరుకున్న ఎన్నికల పరిశీలకులు

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 27, (ప్రజా జ్యోతి):** జిల్లాలో జరుగనున్న పంచా యితీ ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు నియమి తులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. వెంకన్న, వ్య య పరిశీలకులు ఎల్. విజయ గురువారం కలెక్టరేట్ కార్యాల యానికి చేరుకుని జిల్లా కలెక్టర్ రాజర్షి షాను పూల మొక్కను అందజేసి, మర్యాద పూర్వకం గా కలిశారు. అనంతరం పం చాయితీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, పో లింగ్ సిబ్బంది శిక్షణ, ఓటర్ల సౌ కర్యాలు, నిబంధనల అమలు, వెబ్‌కాస్టింగ్, వ్యయ పరిమితు లపై పరిశీలకులు కలెక్టర్‌తో చ ర్చించారు. ఎన్నికలను ప్రశాం తంగా, పారదర్శకంగా నిర్వ హించేందుకు తీసుకుంటున్న చర్యలను వారు సమీక్షించి, అ వసరమైన సూచనలు చేశారు. ఈ సమావేశంలో స్థానిక సం స్థల అదనపు కలెక్టర్ రాజేశ్వ ర్, జిల్లా పంచాయతి అధికారి రమేష్, డివైఎస్ఓ శ్రీనివాస్, డి ఎల్పీవో ఫణిందర్ తదితరులు పాల్గొన్నారు.



## పరామర్శ



**బోథ్, నవంబర్ 27 (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డా.నరేష్ జాదవ్ గురువారం బోథ్ మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి సోదరుడు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. దీంతో ఈ విషయాన్ని తెలుసున్న మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులైన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెపూల సత్యనారాయణ ,పట్టణ అధ్యక్షుడు సల్ల రవి, ఓటర్కార్ రాజశేఖర్, గడ్డం సురేందర్ లు పరామర్శించినట్లుగా తెలిపారు. అలాగే మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని మనోధైర్యంతో ఉండి ముందుకు సాగాలని తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించినట్లుగా పేర్కొన్నారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్, జిల్లా కలెక్టర్లు



**ఖానాపూర్ నవంబర్ 27( ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలో గురువారం నామినేషన్ కేంద్రాలను నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్తో పాటు రాష్ట్ర ఎలక్షన్ అబ్జర్వర్ మస్రత్ ఖానం అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థల ఫైజా న్ అహ్మద్ జిల్లా పరిషత్ సీఈఓ గోవిందులు పరిశీలించారు ఈ సందర్భంగా మండలంలో7 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయగా అందులో సత్తెనపల్లి పాత ఎల్లాపూర్ గోసంపల్లి సుర్జాపూర్ మస్కాపూర్ కేంద్రాలను సందర్శించి నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగేందుకు ఎన్నికల అధికారులు అభ్యర్థులకు సహకరించాలని సజావుగా నామినేషన్ జరిగేలా చూడాలని స్టేట్ ఎలక్షన్ అబ్జర్వర్ మస్రాత్ ఖాన్ ఆదేశించారు

# పంచాయతీ ఎన్నికలపై ఫిర్యాదులు ఉంటే స్వయంగా సంప్రదించవచ్చు

**ఖానాపూర్ నవంబర్ 27( ప్రజా జ్యోతి):** జిల్లాలో మూడు దశల్లో నిర్వహించబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏవైనా ఫిర్యాదులు ఉంటే ప్రజలు తమను స్వయంగా సంప్రదించవచ్చునని జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం గురువారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా



కేంద్రంలోని అటవీ శాఖ వసతి గృహం నందు తాము అందుబాటులో ఉంటామని, ఎన్నికలపై ఫిర్యాదులను ఇవ్వాలనుకున్నవారు నేరుగా సంప్రదించి, ఫిర్యాదులు ఇవ్వవచ్చన్నారు. లేదా 9959284786 ఫోన్ నెంబర్ ద్వారానైనా ఫిర్యాదులపై సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. %శివంవతీజవతీస్రజూఅఅతీఖ్మిశ్రీ.వీన్రఖ్మిఅశ్రీ.ఊశీవ% మెయిల్ ఐడి ద్వారానైనా ఫిర్యాదులను వ్యక్తపరచవచ్చునని వివరించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు ఫిర్యాదులను నిర్భయంగా ఇవ్వవచ్చునని జిల్లా గ్రామ పంచాయతీ ఎన్నికల పరిశీలకులు ఆ ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని మొదటి రోజు నామినేషన్ల ఖానాపూర్ కేంద్రాలను పరిశీలించారు

# జాతీయస్థాయి జల అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ కు సన్మానించిన ఉద్యమ నాయకులు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 26,ప్రజా జ్యోతి:** కేంద్రం ప్రకటించిన జాతీయ స్థాయి జల అవార్డులో భాగంగా దక్షిణాది రాష్ట్రాల విభాగంలో నిర్మల్ జిల్లా ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ మేరకు ఢిల్లీలో తాజాగా జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఛాంబర్ లో తెలంగాణ రాష్ట్ర మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకే ప్రభాకర్, 57 ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధం గంగాధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శివ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల వేళ జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు

**నిర్మల్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా సాగేందుకు జిల్లా పోలీసులు విస్తృత భద్రతా చర్యలను చేపట్టారు. ఈ క్రమంలో జిల్లా వ్యాప్తంగా 8 ఇంటర్‌స్టేట్ చెక్ పోస్టులు,4ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు మొత్తంగా12చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్టు జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. ఎన్నికల సమయంలో అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మద్యం సరఫరా, డబ్బుల పంపిణీ, మరియు ఇతర ఎన్నికల నిబంధనలకు విరుద్ధమైన చర్యలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్టు ఎస్పీ పేర్కొన్నారు. 12 చెక్ పోస్టుల వివరాలు ఇంటర్‌స్టేట్ చెక్ పోస్టులు సారంగాపూర్ రామ్‌సింగ్ తాండా చెక్ పోస్ట్ కుబీర్ మండలం మూడు చెక్ పోస్టులు సిర్పెల్లి హెచ్ చెక్ పోస్ట్ సేవాలాల్ తాండా చెక్ పోస్ట్ డోడర్న తాండా చెక్ పోస్ట్కుంటాల దౌనెల్లీ తాండా చెక్ పోస్ట్తానూరు రెండు చెక్ పోస్టులు బెల్ తరోడ చెక్ పోస్ట్ జవుల బి చెక్ పోస్ట్బాసర రెండు చెక్ పోస్టులు బిద్రెల్లి చెక్ పోస్ట్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులు బాసర గోదావరి బ్రిడ్జి చెక్ పోస్ట్ ఖానాపూర్ బాదనకుర్తి చెక్ పోస్ట్ కడెం పాండవపూర్ చెక్ పోస్ట్ సోన్ గంజాల్ టోల్ ప్లాజా చెక్ పోస్ట్ ఎన్నికల నేపథ్యంలో చెక్ పోస్టుల వద్ద అదనపు పోలీసు సిబ్బందిని నియమించినట్టు ఎస్పీ తెలిపారు. 24 గంటలు, షిఫ్ట్‌ల వారీగా వాహనాలు, వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, అక్రమంగా తరలించే నగదు, మద్యం, ఆయుధాలు మరియు ఇతర ప్రలోభకర వస్తువులను అడ్డుకునేందుకు ప్రత్యేక బృందాలు మోహరించారని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అనుచిత చర్యలకు తావివ్వకుండా పర్యవేక్షణను బలోపేతం చేసినట్టు, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక పర్యటనలు, రాత్రి గస్తీలు పెంచినట్టు ఎస్పీ వెల్లడించారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏవైనా అనుమానాస్పద కదలికలు కనిపించిన వెంటనే సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.




# గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా ఎన్నికల పరిశీలకులు అయేషా మస్రత్**



**లక్ష్మణ చాంద, సెప్టెంబర్ 27 (ప్రజా జ్యోతి) :** గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామ పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం అధికారులను ఆదేశించారు. గురువారం రోజున లక్ష్మణచాంద మండలంలోని వడ్యాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలోని పంచాయితీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా పరిశీలకులు, కలెక్టర్ ఇక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. పరిశీలకులు మాట్లాడుతు హెల్ప్ డెస్క్ లో సిబ్బంది అందుబాటులో ఉంటూ అభ్యర్థులకు సమాచారం ఇవ్వడంలో సహాయపడాలన్నారు. అధికారులు ఖచ్చితంగా సమయపాలన పాటించాలని పేర్కొన్నారు. నామినేషన్ల ప్రక్రియ మొత్తం పారదర్శకంగా ప్రశాంతంగా పూర్తి చేయాలని వివరించారు. కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి అన్ని రకాల ఫారములను తగినన్ని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. అన్ని రిజిస్టర్లను పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. రోజువారీగా నామినేషన్లకు సంబంధించి వివరాలన్నింటినీ తమకు అందజేయాలని వివరించారు. ప్రతిరోజు దాఖలు అయిన నామినేషన్ల పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డిపిఓ శ్రీనివాస్, తహసిల్దార్ సరిత, ఎంపీడీవో రాధా రాథోడ్, ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలీస్ శాఖ పకడ్బందీ ఏర్పా ట్లు

**ఆదిలాబాద్ బ్యూరో, నవంబర్ 27, (ప్రజా జ్యోతి):** స్థానిక గ్రామపంచాయతీ ఎన్ని కల నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ పూర్తి సంసిద్ధమై ఉన్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. ఎన్నికల నియమావళి అమలులో ఉ న్నందున ప్రతి ఒక్కరూ నియ మ నిబంధనలు అనుసరించా లని సూచించారు. ఎన్నికలలో ప్రభావితం చేసే, ఎన్నికలలో స మస్యలు సృష్టించే వారినిముం దుగానే గుర్తించి బైండోవర్ చే యాలని సూచించారు. గ్రామా లలో సమస్యాత్మక ప్రాంతాల ను గుర్తించి ఎన్నికల రోజు ప్ర త్యేకంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపా రు. ముఖ్యంగా ఎలాంటి స మాచార వ్యవస్థ సాధ్యం గాని ప్రదేశాలలో షాడో జోన్ లలో ప్రత్యేకంగా కమ్యూనికేషన్ వ్య వస్థ ద్వారా విహెచ్ఎఫ్ సెట్లను వినియోగించాలని సూచించా రు. అత్యధిక జనాభా ఉన్న గ్రా మ పంచాయతీల లో బైక్ పెట్రోలింగ్ ద్వారా గస్తీ నిర్వ హించాలన్నారు. జిల్లాలో ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి బృందా లను నెలకొల్పినట్టు ఎలాంటి సమాచారం ఉన్న వారికి తెలి యజేయాలని తెలిపారు. 50 వేల కంటే ఎక్కువగా నగదు త రలించే సమయంలో సరైన ప త్రాలను కలిగి ఉండాలని సూ చించారు. మండలంలో అన్ని గ్రామాలను కలిసి ఉండేలా రూ ట్ మొబైల్ లను ఏర్పాటు చే యాలని తెలిపారు. 100 మీట ర్ల లోపు, 20 మీటర్ల లోపు ఉ న్న నియమ నిబంధనలు పా టించేలా, ఎలాంటి ర్యాలీలు సభలు ఉన్న అనుమతులు తీసుకునేలా అవగాహన క ల్పించాలని, ప్రజలకు నిష్పక్ష పాతంగా ప్రశాంత వాతావర ణంలో ఎన్నికలు నిర్వహణ జరిగేలా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

**నెలవారి నేర సమీక్ష సమావేశంలో**

బేసిక్ పోలీసింగ్, విజిబుల్ పోలింగ్ ప్రతి ఒక్కరు నిర్వ హించాలని తెలిపారు. గ్రామా లలో డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు లు చేయాలని, ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా అరికట్టాలని తెలి పారు. పట్టణంలో బీట్ సిస్టం సక్రమంగా అమలు చేయాల ని, దీని ద్వారా నేరాల నియం త్రణ దొంగతనాల నివారణ, సాధ్యమవుతుందని తెలిపా రు. రౌడీ షీటర్లను సస్పెక్ట్ షీట ర్లను తనిఖీ చేస్తూ ఉండాలి అ న్నారు. వర్తికల్స్ బాధ్యత ప్రతి ఒక్కరికి కేటాయించి వాటిని సక్రమంగా నిర్వ హించాలన్నా రు. కేసుల నందు శిక్షణ శాతం పెరిగేలా పరిశోధన దర్యాప్తు జ రగాలన్నారు. జిల్లాలో గంజా యి మాదకద్రవ్యాలు లేకుండా అరికట్టాలన్నారు. సిబ్బంది నీ తి, నిజాయితీ విధుల నిర్వహ ణ చేపట్టాలన్నారు. ప్రస్తుతం సమాజంలో సమస్యలు సృష్టిం చే వారిని దౌర్జన్యాలు దోపిడీ లు చేసేవారిపట్ల రౌడీ షీటర్ ఏర్పాటు చేయాలన్నారు. విడి సి ఆధిపత్యాన్ని కట్టడి చేసేలా చర్యలు చేపట్టాలని,నేర సమీక్ష సమావేశంలో భాగంగా కేసుల నిర్వహణ, దర్యాప్తు, పరిశోధ న, ప్రస్తుత స్థితిగతులపై పూర్తి గా తనిఖీ చేశారు. ఈ కార్యక్ర మంలో అదనపు ఎస్పిలు కా జల్ సింగ్ ఐపీఎస్, బి సురేంద ర్ రావు, ఎఎస్పి పి మౌనిక ఐ పిఎస్, డిఎస్పి లు పోతారం శ్రీ నివాస్, ఎల్ జీవన్ రెడ్డి, కమ తం ఇంద్ర వర్ధన్, జిల్లా సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, ఎస్ హెచ్ ఓ లు, కమ్యూనికేషన్, డిసి ఆ ర్బి, ఎన్ఐబి, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



# కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి



**నిర్మల్, నవంబర్ 27 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు గ్రామపంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మాత్రమే నిధులు ఇస్తుందని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ అన్నారు.పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఆయన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో బిజెపి కేడర్ కు సర్పంచ్ ఎన్నికలపై అనుసరించాల్సిన వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు.గ్రామీణ రోడ్లు, పిఎం కిసాన్ నిధులు, మరుగుదొడ్లు, గ్రామీణ ఉపాధి హామీ పథకం, వీధి దీపాలు, స్మశాన వాటికల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులు, కేంద్రం నిధులతోనే కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజలను చైతన్య పరచాలని ఆయన బిజెపి శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. నరేంద్ర మోడీ సర్కార్ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, రాబోయే రోజుల్లో కూడా గ్రామాల అభివృద్ధికి మరి నిధులు మంజూరు చేసి, అభివృద్ధి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు పేర్కొన్నారు. ల ఈ సమీక్ష సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు రావుల రామ్నాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు, యాతలం చిన్నారెడ్డి, కరిపే విలాస్ కుమార్, నల్లా రవీందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు రమేష్, జిల్లా కార్యదర్శిలు మాదిరే శ్రీనివాస్, పుష్పూర్ నర్సిరెడ్డి, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా గ్రామపంచాయతీ ఎన్నికలు

**ప్రలోభాలతో ఏక గ్రీవాలు ఉపే క్షించేది లేదు**

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 27, (ప్రజా జ్యోతి):** గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకం గా నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్ల డించారు. గ్రామాల్లో విడీసీల ద్వారా ప్రలోభాలకు ఆశపడి ఎన్నికలు నిర్వ హించకుండా ఏకగ్రీవం చేస్తే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పంచాయతీ ఎన్నిక ల నేపథ్యంలో గురువారం కలె క్టరేట్ సమావేశ మందిరంలో మీడియా ప్రతినిధులతో స మావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు జరుగ నున్నాయని తెలిపారు. పోలిం గ్ బూతులు, సిబ్బంది నియా మకం, భద్రతా చర్యలు, బ్యా లెట్ పత్రాలు, ఇతర పోలింగ్ సామగ్రి పంపిణీ వరకు ప్రతి అంశం మండల వారీగా సమీ క్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్ని కల నిబంధనలపై అధికారులు, సిబ్బందికి ఇప్పటికే స్పష్టమైన సూచనలు జారీ చేసినట్లు తె లిపారు. ఎన్నికల సమయం లో ఏవైనా సమస్యలు తలెత్తి తే వెంటనే స్పందించి పరిష్క రించేందుకు జిల్లా కేంద్రంలో ప్ర త్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియో గించుకునేలా పోలీసు శాఖతో సమన్వయం పెంచి సమగ్ర భ ద్రతా చర్యలు చేపట్టామని చె ప్పారు. ఎన్నికల ప్రవర్తనా ని య మావళిని కట్టుదిట్టంగా అ మలు చేస్తున్నామని, ఎలాంటి ఉల్లంఘనలు గమనించినా వెంటనే చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంద్ర వెల్లి, ఉట్నూర్, నార్నూర్, గా దిగూడ, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లోని 166 గ్రామ పం చాయతీలకు సంబంధించిన మొదటి విడత ఎన్నికల కోసం 1408 పోలింగ్ కేంద్రాలు ఏర్పా టు చేసినట్లు కలెక్టర్ తెలిపా రు. 20 శాతం రిజర్వులతో క లిపి మొత్తం 1478 మంది పీఓ లు, 1729 మంది ఏపీఓలను నియమించినట్లు వెల్ల డించా రు. జిల్లాలో మొత్తం 4,49,9 81 మంది గ్రామీణ ఓటర్లు ఉ న్నారని, అందులో పురుషులు 2,19,652, మహిళలు 2,30, 313, ఇతరులు 16 మంది ఉ న్నారని వివరించారు. ఎన్నికల సమయంలో ఎఫ్ ఎస్ టీలూ, ఎస్ఎస్టీలూ నిరంతరం పర్య వేక్షణ చేస్తున్నాయని చెప్పా రు. ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగేందుకు అన్ని రకాల ఏర్పా ట్లు పూర్తి చేశామని, శాంతి భ ద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదని కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. ఈ సమావే శం లో స్థానిక సంస్థల అదనపు క లెక్టర్ రాజేశ్వర్, ఐటిడిఏ ప్రాజె క్ట్ అధికారి యువరాజ్ మర్మా ట్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఆర్డీఓ స్రవంతి, డీపీఓ రమేష్, డీపీఆర్వో విష్ణువర్ధన్, మీడి యా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ధూమపానం పొగాకు క్యాన్సర్ వ్యాధికి మూలం

**ఇచ్చోడ నవంబర్ 27 ( ప్రజా జ్యోతి) :** అదిలాబాద్ జిల్లా ఇ చ్చోడ మండల కేంద్రం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ, జ్యోతి బాపులే రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలను పొ గాకు రహిత పాఠశాలగా గుర్తిం చడం జరిగిందని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సైకాలజి స్ట్ శ్రీకాంత్ తెలిపారు. జిల్లా వై ద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్ట ర్ నరేందర్ రాథోడ్ ఆదేశాల మేరకు నిర్వహించిన పొగాకు రహిత యువతకై ప్రచారం 3.0 లో భాగంగా గురువారం అవ గాహన కార్యక్రమం నిర్వహిం చారు. ధూమపానం, పొగాకు ఉత్పత్తులు వాడకం మూలం గా కేన్సర్ వంటి వ్యాధులు వ చ్చే అవకాశం ఉందన్నారు. బ హిరంగ ప్రదేశాల్లో పొగ తాగ డం నేరమన్నారు. కోట్పాచట్టం ప్రకారం మైనర్లకు పొగాకు ఉ త్పత్తులు అమ్మడం, కొనిపించ డం నేరమని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో వ్యాఖ్యాతగా తె లుగు పండిత్ మంత్ర రాజం కృష్ణార్జున్ వ్యవహరించగా ప్రి న్సిపాల్ వినోద్ సౌదా, వైస్ ప్రి న్సిపాల్ ఎం శ్రీనివాస్ జెవిపి ఎండి రఫీక్ ప్రధానోపాధ్యా యులు, జాతీయ పొగాకు నియంత్రణ విభాగం సోషల్ వర్కర్ చిరంజీవి, ఉపాధ్యా యులు, విద్యార్థులు తదితరు లు పాల్గొన్నారు.





## మహాలక్ష్మి నాలుగో వార్షికోత్సవంలో పాల్గొన్న జాన్సన్ నాయక్

**ఖానాపూర్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి ):** ఖానాపూర్ పట్టణం శివాజీ నగర్ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది ఈ సందర్భంగా నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ కమిటీ ఘనంగా సన్మానం చేసారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు బక్క శెట్టి లక్ష్మణ్ విడిసి అధ్యక్షులు బిసి రాజన్న ఉత్సవ సమితి అధ్యక్షులు మంత్ర రాజ్యం సురేష్ కార్మికుల రాములు అన్నాడు వెంకటేశ్వర్లు గోపాల్ రాజా గంగన్న కారింగుల సుమన్ సుమిత్ తదితరులు పాల్గొన్నారు సుమిత్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 27,( ప్రజా జ్యోతి):** జిల్లాలో జరుగనున్న గ్రామ పం చాయతీ ఎన్నికలను నిష్పాక్షి కంగా, పారదర్శకంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్త య్యాయని జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పష్టం చేశారు. గురువారం కలెక్టరేట్‌లో ప్రింటింగ్ ప్రెస్ య జమానులు,ఎఫ్ఎస్టి%-%ఎస్ఎస్టి బృందాలతో కలెక్టర్, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సమీక్ష లు నిర్వహించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించ రాదని అన్నారు. ఎన్నికల ప్ర చార పత్రాల్లో ప్రింటింగ్ ప్రెస్ వివరాలు తప్పనిసరిగా ఉండా లని, ప్రెస్ యజమానులకు సూచించారు. ఎఫ్ ఎస్ టి- ఎస్ ఎస్ టి బృందాలు నిరం తరం పర్యవేక్షణ చేసి, ఉల్లం ఘనలు గమనించిన వెంటనే నివేదించాలని ఆదేశించారు. ప్రజలు 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే తప్పని సరి గా రసీదులు, డాక్యుమెంట్లతో నే ఉండాలని స్పష్టం చేశారు. శాంతియుత ఎన్నికల నిర్వాహ ణకు ప్రతి ఒక్కరి సహకారం అ వసరమన్నారు. రాష్ట్ర ఎన్నిక ల కమిషన్ ప్రవేశపెట్టబోయే గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా వచ్చే ఫి ర్యాదులను వెంటనే పరిష్క రించేలా చర్యలు తీసుకుంటా మని కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మా ట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతం గా జరిగేందుకు అవసరమైన భద్రతా బందోబస్తు ఇప్పటికే సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నా రు. సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకునేలా పోలీసు విభాగం సన్నద్ధమైందన్నారు.అనంతరం కలెక్టర్, ఎస్పీ కలిసి ఎఫ్ ఎస్ టి- వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు శ్యా మలాదేవి, రాజేశ్వర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఆర్డీఓ స్రవంతి, డీపీఓ రమేష్, ప్రింటింగ్ ప్రెస్ యజ మానులు, ఎఫ్ ఎస్ టి- ఎస్ ఎస్ టి బృందాల సభ్యులు, త దితరులు పాల్గొన్నారు.



# పంచాయితీ ఎన్నికలు శాంతి యుతంగా జరిగేందుకు పార్టీల తో సమన్వయం

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో,నవంబర్ 27, (ప్రజా జ్యోతి):** జిల్లాలో జరగనున్న పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకుంటున్న ఏర్పాట్లపై రాజకీయ పార్టీలతో సమన్వయం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పార్టీల నాయకులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రజాస్వామ్య పండుగలా జరిగే ఈ ఎన్నికలను విజయవంతం చేయడం అందరి బాధ్యతగా కలెక్టర్ పేర్కొన్నారు. నేటి ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, పంచాయతీ ఎన్నికలు మొత్తం మూడు దశల్లో 20 మండలాల్లో జరగనున్నాయని తెలిపారు. ఎంసీసీ అమలు కోసం హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అనుమతుల మంజూరు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఎంసిసి ఉల్లంఘనపై కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసే డబ్బు, మద్యం పంపిణీ, పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతా వ్యవస్థ బలోపేతం, గ్రామ స్థాయి లో ఏర్పాట్లు పూర్తి చేసేందుకు తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పంచాయతీ అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేయడం జరిగిందని అన్నారు. నామినేషన్ల నుంచి లెక్కింపువరకు ప్రతి దశలో పారదర్శక విధానాలు అమలు చేస్తామని తెలిపారు. ఎన్నికల సమయంలో సమస్యలు తలెత్తకుండా ముందుగానే చర్యలు చేపట్టాలని పార్టీ నాయకులూ సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ విలువను కాపాడే బాధ్యత అందరి పైనా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పరిపాలన, రాజకీయ పార్టీలు సమన్వయంతో పనిచేస్తే పంచాయతీ ఎన్నికలు ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తవుతాయని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ శ్యామల దేవి, రాజేశ్వర్, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి యువరాజ్ మర్మాట్, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, ఆర్డీఓ స్రవంతి, డీపీఓ రమేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై అవగాహన కల్పించిన ఎస్సై.



**జన్నారం,నవంబర్27(ప్రజాజ్యోతి):** జన్నారం మండలంలోని తపాలాపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం రోజున ఎస్సై గొల్లపల్లి అనూష పాఠశాల విద్యార్థులకు బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్.ఐ అనూష మాట్లాడుతూ బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని, బాలికలకు 18 సంవత్సరాల లోపు, బాలురకు 21 సంవత్సరాల లోపు వివాహం చేయకూడదని అన్నారు. బాల్యవివాహాలు చేసుకోవద్దని, మంచిగా చదువుకొని భవిష్యత్తు లో తల్లిదండ్రులకు,ఊరుకు మంచి పేరు తీసుక రావాలని అన్నారు.బాల్యవివాహల నివారణ కై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దుంపల తిరుపతి,ఉపాధ్యాయులు రాజేందర్,తుంగూరి గోపాల్,రామారావు తదితరులు పాల్గొన్నారు

# బాస్ ఈజ్ బ్యాక్ ...హెలిక్యాప్టర్ లో దిగిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

**ఆరోగ్యంతో మంచిర్యాలకు చేరుకున్న ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు**

**మంచిర్యాల ,27,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** తమ ప్రియతమ నాయకుడు రాష్ట్ర సివిల్ సప్లై అండ్ ఫుడ్ కార్పోరేషన్ చైర్మెన్ , మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆరోగ్యంతో మంచిర్యాలకు చేరుకున్న సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అయనకు ఘన స్వాగతం పలికారు . బాస్ ఈజ్ బ్యాక్ ...అన్నట్లుగా హైదరాబాద్ నుంచి హెలిక్యాప్టర్ లో బయలుదేరిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కు స్వాగతం చెప్పడానికి మంచిర్యాల పట్టణం , జిల్లా నలుమూల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో పాటు ,పి ఎస్ ఆర్ అభిమానులుగా చెప్పుకునే అనునాయులు, అభిమానులు కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయమ సమీపం లో ఉన్న హెలిప్యాడ్ స్థలం వద్ద హెలిక్యాప్టర్ నుంచి దిగ గానే ఆయనకు పోలీసు, ఇతర అధికారుల తో పాటు స్వాగతం పలికారు . అక్కడికి చేరుకున్న నాయకులు , కార్యకర్తలు అయన రోగ్యం దృష్ట్యా హెలిప్యాడ్ కు దూరంగా ఉంది. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హెలిక్యాప్టర్ నుంచి దిగగానే అక్కడి వారందరికీ అభివాదం చేశారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పి ఎస్ ఆర్ నాయకత్వం వర్ధిల్లాలి , జై పీస్ ఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు . పెద్ద ఎత్తున తరలి వచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలెక్టర్ కార్యాలయ ప్రాంగనం నిండి పోయింది .ఎమ్మెల్యే ఆరోగ్యం దృష్ట్యా అయన దరి దాపుల్లోకి వెళ్ళకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు .ఇక అక్కడి నుంఛి కార్లో పెద్ద కాన్వాయ్ తో పయలుదేరి జాతీయ రహదారి మీదుగా పట్టణం లోకి ప్రవేశించి రాం నగర్ ఓవర్ బ్రిడ్జి, ఐ.బి .అంబేద్కర్ చౌరస్తా , వెంకటేశ్వర్ టాకీస్ చౌరస్తా ,బెల్లంపల్లి చౌరస్తా,లక్ష్మి టాకీ చౌరస్తా వద్ద గల ఆయన స్వగృహానికి చేరుకున్నారు .కార్లో ముందు వరస సీట్లో కూర్చిని దారి వెంబడి తనకు అభివాదం చేస్తున్న ప్రతి ఒక్కరికి తాను కూడా అభివాదం చేస్తూ స్వగృహానికి చేరుకున్నారు.






# క్రీడలు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడతాయి

**జీసీసీ ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్**

**ఉట్నూర్, నవంబర్ 27, (ప్రజా జ్యోతి):** క్రీడలు, క్రీడా సమావేశాలు విద్యార్థుల జీవితంలో, సమాజంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని, ఇవి శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి తోడ్పడతాయని జీసీసీ ఉట్నూర్ డివిజనల్ మేనేజర్ సందీప్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఉట్నూర్ మండల కేంద్రం లోని సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు. క్రీడలు విద్యార్థులలో ఏకాగ్రతను పెంచుతాయని, ఒత్తిడిని తగ్గిస్తాయని, మానసిక ఆరోగ్యానికి తోడ్పడతాయని అన్నారు.ఆటలలో పాల్గొనడం ద్వారా క్రమశిక్షణ అలవడుతుందని, నిర్దీత సమయాలకు ప్రాక్టీస్ చేయడం, నియమాలను పాటించడం వంటివి జీవితంలో విలువైన పాఠాలుగా నిలుస్తాయని అన్నారు. క్రీడలలో విజయాలు సాధించడం లేదా మెరుగైన ప్రదర్శన కనబరచడం వల్ల విద్యార్థులలో ఆత్మ విశ్వాసం, ఆత్మగౌరవం పెరుగుతాయని పేర్కొన్నారు.విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా శారీరకంగా,మానసికంగా దృఢమైన భావితరాలను నిర్మించవచ్చు అని సందీప్ కుమార్ తెలిపారు.జెండా ఊపి ఆటల పోటీలు ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ వినోద్ కుమార్, ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మహిళా సంఘాలు, గ్రామస్తులు

**కడెం, నవంబర్ 27 (ప్రజా జ్యోతి):** కడెం మండలంలోని మాసాయిపేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహిళా సంఘాల అధ్యక్షులు, గ్రామస్తులు కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల అధ్యక్షులు, విడిసి చైర్మన్, మాజీ చైర్మన్ పలువురు రైతులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసినందుకు, రైతులు పండించిన తమ పంటను కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకునేలా చేసి రైతుకు చాలా మేలు చేసినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ప్రజలు ఎవరు దలరులను నమ్మకూడదని, ప్రభుత్వం కొనుగోలు చేసిన కేంద్రాల వద్దే తమ పంటను అమ్ముకోవాలని అన్నారు. కేంద్రాల వద్ద ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తున్నందుకు ప్రభుత్వానికి, నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివో లీడర్ హసీనా, కట్ట వనిత, గుగులావత్ కమల, కట్ట రాజు, పోతుగంటి సత్తవ్వ, కుకారికారి వర లక్ష్మి, విడిసి అధ్యక్షులు రత్నాల రాజేష్, ఎస్ కె హైమద్, బుర్ర రమేష్ గౌడ్, ఉత్కం వెంకటేష్, కుంటల నరసయ్య, చింత కింది లచ్చన్న, గంగన్న, పిల్లి భీమన్న, జాడి లింగన్న, మాసం మహేష్, సంగం శేఖర్, రెడ్డి నరసయ్య, గాదె సాయికుమార్, దుర్గం బుచ్చన్న, దుర్గం వినయ్, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి రోజు నామి నేషన్ల స్వీకరణ

**లక్ష్మణ చాంద, నవంబర్ 27 (ప్రజా జ్యోతి) :** మండలంలో తొలి రోజు నామినేషన్ లో భాగంగా 18 గ్రామ పంచాయతీలు ఉండగా గురువారం రోజున సర్పంచులుగా నామినేషన్లు వేసిన గ్రామాలు న్యూ కంజర్1 కనకాపూర్1 బోరిగాం1 చింతల్ చాంద 2 మల్లాపూర్ 1 పార్పల్లి 1 లక్ష్మణ చాంద 2 తిర్పల్లి 1 వడ్యాల్ 4 రాచాపూర్ 1 సర్పంచులుగా 15 మంది నామినేషన్లు వేసినారు. పార్పెల్లి నుండి ఒకరు వార్డ్ మెంబర్ గా నామినేషన్ వేసినట్లు ఎంపీడీవో రాథోడ్ రాధా తెలిపారు.

## ఆర్ కే – 5 గని నీ సందర్శించిన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు



**మంచిర్యాల ,27,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ శ్రీరాంపూర్ బ్రాంచ్ ఆధ్వర్యంలో గురువారం శ్రీరాంపూర్ ఏరియా లోని ఆర్ కే -5 గనిని సందర్శించారు . ఈ సందర్భంగా అక్కడి కార్మికులు పలు సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.కె బాజీసైదా మాట్లాడుతూ, ఈ గనిలో పంప్ ఆపరేటర్, లైన్మెన్, ఎస్ డి ఎల్ ఆపరేటర్, కొల్లకటర్ లకు సంబంధించిన రెస్ట్ హాళ్లను వెంటనే రిపేర్ చేయించాలని, పైకప్పులు మార్చాలని, త్రాగు నీటిని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా నాణ్యమైన హ్యాండ్ గ్లౌజులు, చలి కోట్లు ఇవ్వాలని కోల్కటర్లకు ఇన్సెంటివ్ వచ్చేటట్లుగా చేయాలన్నారు . యాక్టింగ్ వారికి ఎస్ డి ఎల్ ఆపరేటర్ ప్రమోషన్ ఇప్పించాలని తదితర సమస్యలను గని మేనేజర్ దృష్టికి తీసుకువెళ్లారు . గని మేనేజర్ సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని కార్యదర్శి ఎస్.కె బాజీసైదా ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి గునిగంటి నర్సింగ్ రావు, మేడగోని మల్లేశం, కొట్టే శ్రీకాంత్, భోగ మధునయ్య, గోదారి మురళి, కుక్క శ్రీనివాస్, మహేందర్, నాగుల రాజయ్య, సంపత్, మురళి, మహేందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలి.




**జన్నారం,నవంబర్27(ప్రజాజ్యోతి:** జన్నారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాల యందు తెలంగాణ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ మరియు ఎస్సీఈ ఆర్టీ తెలంగాణ సహకారంతో మండల స్థాయి ఆంగ్ల భాష ప్రతిభ పరీక్షలను నిర్వహించారు. ఉపన్యాస పోటీలలో సీనియర్స్ విభాగంలో ప్రథమ బహుమతి కలమడుగు జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలకు చెందిన ఆంజనేయ ప్రసాద్, ద్వితీయ బహుమతి బాదం పెల్లి పాఠశాలకు చెందిన అవంతిక జూనియర్ విభాగంలో ప్రథమ బహుమతి కిష్టాపూర్ పాఠశాల చెందిన అనుశ్రీ,ద్వితీయ బహుమతి తపాలాపూర్ పాఠశాలకు చెందిన శ్రీనిధి, సీనియర్ విభాగంలో ప్రథమ బహుమతి కిష్టాపూర్ పాఠశాలకు చెందిన అనన్య ద్వితీయ బహుమతి కలమడుగు పాఠశాలకు చెందిన జస్వంత్ జూనియర్స్ విభాగంలో కిష్టాపూర్ పాఠశాలకు చెందిన హర్షిని ద్వితీయ బహుమతి బాదం పెల్లి పాఠశాలకు చెందిన సత్యప్రసాద్ లు మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు ఈ సందర్భంగా ఈ ఎల్ టి ఏ కన్వీనర్ ప్రకాష్ బాణావత్ మాట్లాడుతూ చాలా ప్రాధాన్యత ఉందని, ఆంగ్లభాషపై పట్టు సాధించగలిగితే అనేక ఉపాధి అవకాశాలు ఉంటాయని, ఈ పోటీ ప్రపంచంలో తట్టుకోవడానికి ఆంగ్ల భాష ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లు కట్ట రాజమౌళి, అజయ్,స్వర్ణలత, సిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దాముఖ కమలాకర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## బీసీలకు తొలిసారిగా రిజర్వేషన్ల హక్కును అందించిన మహనీయుడు , బీసీ రిజర్వేషన్ల ప్రదాత వీపీ సింగ్

- మంచిర్యాల జిల్లా బీసీ ఐక్య వేదిక నాయకులు
- మంచిర్యాలలో వీపీ సింగ్ 17వ వర్ధంతి సభ




**మంచిర్యాల ,27,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** దేశంలో మెజార్టీ వర్గమైన బీసీలకు తొలిసారిగా రిజర్వేషన్ల హక్కును అందించిన మహనీయుడిగా దివంగత మాజీ ప్రధాని విశ్వనాథ ప్రతాప్ సింగ్ చరిత్రలో నిలిచిపోతారని వివిధ మంచిర్యాల జిల్లా బీసీ ఐక్య వేదిక బీసీ సంఘాల నాయకులు కొనియాడారు. బీసీ ఐక్య వేదిక అధ్వర్యంలో గురువారం మంచిర్యాల బీసీ భవన్ లో వీపీ సింగ్ 17 వ వర్ధంతి సభను జరుపుకున్నారు. ఈ సందర్భంగా వీపీ సింగ్ చిత్రపటానికి పూలతో అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడారు .1990 లో మండల్ కమిషన్ ను అమలు పరిచిన వీపీ సింగ్, బీసీలకు 27 శాతం రిజర్వేషన్ లను అందించి, బీసీల అభ్యున్నతికి కారకుడయ్యాడన్నారు. అగ్రవర్ణపు ఠాకూరు కులానికి చెందిన వాడైన కూడా వీపీ సింగ్ బీసీలకు అండగా నిలిచి బీసీ బాంధవుడిగా చరిత్రకెక్కాడని వారు కొనియాడారు. బీసీ ఉద్యమాన్ని దేశ పునర్నిర్మాణానికి సహకరించే ప్రజాస్వామిక ఉద్యమంగా మలిచిన ఘనత వీపీ సింగుకు దక్కుతుందన్నారు. బీసీల రిజర్వేషన్లను అడ్డుకోవడానికి నాడు బీజేపీ నాయకులు అద్వానీ, నరేంద్ర మోడిలు మండల్ కు పోటీగా కమండల్ ఉద్యమాన్ని నడిపి వీపీ సింగును పదవి నుంచి దించేసారని తెలిపారు. పదవి పోయినా, బీసీల సంక్షేమానికి కట్టుబడిన త్యాగజీవిగా వీపీ సింగు నిలిచాడని తెలిపారు . వీపి సింగు అందించిన స్ఫూర్తితో నేటి కాలపు బీసీలు ఉద్యమించి 42 శాతం రిజర్వేషన్లను, సమాన హక్కులనూ సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు కనుకుంట్ల మల్లయ్య, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, సామాజిక ఉద్యమ నాయకులు కామిల్ల జయరావు, బీసీ మేధావుల ఫోరం జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ శ్రీరామోజు కొండయ్య, సింగరేణి ఐక్యవేదిక నాయకులు నీరటి రాజన్న, కైలాసం, చలమల్ల అంజయ్య, చిట్టవేన రాజు, తాడూరి పోషన్న, పెద్దపల్లి కోటిలింగం, బుస్సా యాదగిరి, శ్రీనివాస్, మూర్తి, రవూఫ్, ముద్రగడ రమేష్, మోర చరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో విద్యార్థిని దీక్షిత సిల్వర్ మెడల్



**రామకృష్ణాపూర్, నవంబర్ 27( ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని గూడెపు దీక్షిత రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో రాణించింది. 69వ ఎస్జిఎఫ్ కరాటే పోటీల్లో అండర్ 14 స్పారింగ్ ఫైట్ విభాగంలో పాల్గొన్న దీక్షిత, సెప్టెంబర్ 20న నిర్వహించిన జిల్లా స్థాయి సెలక్షన్ పోటీల్లో విజయం సాధించి జోనల్కు అర్హత సాధించింది. అనంతరం నవంబర్ 3న జరిగిన జోనల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. నవంబర్ 24న వికారాబాద్లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభను చాటిచెప్పిన దీక్షిత, మంచిర్యాల ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తూ సిల్వర్ మెడల్ సాధించి జిల్లా గర్వించేలా చేసింది. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న దీక్షితను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వైద్య వనజ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్, కోచ్ జూల శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శి యాకూబ్ సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్జిఎఫ్ సెక్రటరీ యాకూబ్ మాట్లాడుతూ, ఇలాంటి క్రీడలకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డీఈఓ యాదయ్య, డివైఎస్ఓ హనుమంత్ రెడ్డి అందిస్తున్న ప్రోత్సాహం ప్రశంసనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారని గూడెపు దీక్షిత విజయం నిరూపించిందని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం ద్వారా సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంపొందడమే గాక ధైర్యం పెరుగుతుందని తెలిపారు.

## అక్రమార్కులకే మరోమారు అవకాశమా..?



**చెన్నూర్ నవంబర్ 27(ప్రజాజ్యోతి):** ఆరుగాలం కష్టపడి అన్నదాతలు పండించిన పంటలను తూకం పేరుతో నిలువు దోపిడీ చేసి కోట్లు కూడగట్టుకున్న అక్రమార్కులకు మరో మారు అవకాశం ఇవ్వద్దంటూ బుధవారం రోజున దుగ్నేపల్లి గ్రామ రైతులు డీఎస్ఓకు వినతి పత్రం అందజేశారు. మండలంలోని దుగ్నేపల్లి గ్రామంలో యాసంగి వేళ నిర్వహించిన డీసీఎంఎస్ సెంటరు భాగస్వామి అయిన సంపత్ అనే వ్యక్తి తూకంలో భారీ అవకతవకలకు పాల్పడి తమ పట్ల నిలువు దోపిడీకి పాల్పడి కోట్ల రూపాయల ధాన్యాన్ని పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్న వ్యవహారం ఇటీవలే వెలుగులోకి రాగా ప్రస్తుతం దుగ్నేపల్లి డీసీఎంఎస్ సెంటర్లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టిన అధికారులు సెంటర్ను రద్దు చేశారని, తమ గ్రామంలో ఇప్పటికే ఓ పాక్స్ సెంటర్ ఉన్నప్పటికీ, పాక్స్ చైర్మన్కు మామూళ్ల ఆశ చూపి మరో మారు గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని చేజిక్కించుకునేందుకు గానూ విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, దుగ్నేపల్లి గ్రామంలో రెండవ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదన సైతం చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, గతంలోనే భారీ అక్రమాలకు పాల్పడిన వీరికి మరో మారు వడ్ల కొనుగోలు కేంద్రం ప్రతిపాదిస్తే ధనార్జనే ధ్యేయంగా వ్యవహరించి భారీ దోపిడీకి తెరలేపుతారని కావున వారి అక్రమాలను దృష్టిలో ఉంచుకొని సెంటర్ ను గ్రామంలోని మరో అర్హునికి కేటాయించాలని దుగ్నేపల్లి అన్నదాతలు డీఎస్ఓకు విన్నవించారు.

# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం -2025 సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలు

మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్



మంచిర్యాల ,27,నవంబర్ (ప్రజాజ్యోతి ) : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం -2025 సందర్భంగా దివ్యాంగులకు జిల్లా స్థాయి ఆటల పోటీలను ఈనెల 29న నిర్వహించనున్నట్లు మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తుల శాఖ మంచిర్యాల జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల దివ్యాంగులు అదే రోజు ఉదయం 9 గంటలకు హాజరుకావాలని అని తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులందరికీ జూనియర్స్ విభాగం అనగా 18 సంవత్సరాల లోపు బాల ,బాలికలకు వేరువేరుగా, అలాగే సీనియర్స్ విభాగం లో అనగా 18 నుంచి 54 సంవత్సరాల మహిళలు, పురుషులకు వేరువేరుగా ఆటల పోటీలను నిర్వహించబడతాయని తెలిపారు . ఈ ఆటల పోటీలలో పాల్గొనే దివ్యాంగులు సదరం, యుడి ఐడి, ఆధార్ కార్డులను వెంట తీసుకొని రావాలని వివరించారు. ఈ పోటీలలో గెలుపొందిన మొదటి విజేతలను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాల విజయవంతం చేయాలని సంక్షేమాధికారి కోరారు. నిర్వహించే ఆటల పోటీల వివరాల ప్రకారం అంధులకు పరుగు పందెము, షాట్ పుట్, చెస్ పోటీలను , అలాగే బదిరులకు పరుగు పందెము, షాట్ పుట్, జావెలిన్ త్రో పోటీలు , శారీరక వైకల్యం ఉన్నవారికి షాట్ పుట్, జావలిన్ త్రో, క్యారమ్స్ పోటీలు , బుద్ధి మాంద్యం కలవారికి పరుగు పందెం, షాట్ పుట్ ఆటల పోటీలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు . ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల ట్రాన్స్ జెండర్ వ్యక్తుల శాఖ, మంచిర్యాల కార్యాలయంలో సంప్రదించాలని ఆయన సూచించారు.

# నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

జన్నారం,నవంబర్27(ప్రజాజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా మండలంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాల ను మంచిర్యాల జిల్లా ఆర్డీవో శ్రీనివాస్ రావు పరిశీలించారు.మండలంలోని చింతగూడ, పొనకల్, బాదం పెల్లి ,మురిమడుగు, కిష్టాపూర్, కవ్వాల్, తపాలాపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం మండలంలోని ఇందన పెల్లి గ్రామ సరిహద్దులో ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా చెక్పోస్టును తనిఖీ చేసి ఎన్నికల దృష్ట్యా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు.



**సర్పంచు, వార్డ్ లకు ప్రారంభమైన నామినేషన్లు**

జన్నారం మండలంలోని 29 గ్రామపంచాయతీలకు గురువారం రోజున సర్పంచ్ లకు, వార్డులకు నామినేషన్లు ప్రారంభమయ్యాయి. జన్నారం మండలంలో 29 గ్రామపంచాయతీలకు గాను గురువారం రోజున సర్పంచ్ కి 11 నామినేషన్లు, వార్డులకు మూడు నామినేషన్లు వచ్చినట్లు ఎంపీడీవో ఉమర్ షరీఫ్ తెలిపారు. మండలంలోని చింతగూడ గ్రామంలో రెండు, మహమ్మదాబాద్ లో ఒకటి,పొనకల్ కు ఒకటి, రాంపూర్ లో ఒకటి, కవ్వాల్ లో ఒకటి ,బంగారు తండాలో ఒకటి ,రేండ్లగూడలో ఒకటి, దేవుని గూడాలో ఒకటి, కామన్ పెల్లిలో ఒకటి, బాదం పెల్లిలో ఒకటి మొత్తం 11 నామినేషన్లు సర్పంచ్ అభ్యర్థులు వేసినట్లు తెలిపారు.

# పెడింగ్ లో ఉన్న బిల్లులు,వేతనాలు విడుదల చేయాలి

నిర్మల్, నవంబర్ 26 (ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రంలో ఈరోజు మధ్యాహ్న భోజన%శీ% పథకం,కార్మికుల ఏడు నెలల నుండి పెడింగ్ లో ఉన్న బిల్లులు,వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. సీఐటీయూ అధ్యక్షురాలు గంగామణి మాట్లాడుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సిఐటియు) పెండింగ్ లో ఉన్న గౌరవ వేతనం మరియు మెస్ చార్జీలు, కోడిగ్రుడ్ల బిల్లులు, గత ప్రభుత్వం లో చేపట్టిన ఆల్పాహారం బిల్లులు తక్షణమే చెల్లించాలని మరియు రాగిజావ కు అదనంగా బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి బొమ్మెనసురేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు నెలలు తరబడి వేతనాలు రాకపోవడం తో అనేకమైనటువంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం తెలియడం లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు తక్షణమే చెల్లించాలని సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన మధ్యాహ్న భోజన కార్మికుల కు నెలకు 10,000/- రూపాయలు ఇస్తానన్న వేతనం వెంటనే అమలు చేయాలని ఇతర డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన యూనియన్ అధ్యక్షురాలు గోదావరి,జిల్లా కార్యదర్శి రాధా, ఉపాధ్యక్షురాలు లక్ష్మి, కోశాధికారి వందన, నాయకులు సునీత, లత,బుచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.





# ఇంధనపల్లి రేంజ్లో పులి సంచారం.

జన్నారం,నవంబర్27(ప్రజాజ్యోతి) : జన్నారం డివిజన్ ఇంధన్ పల్లి రేంజ్ లో పెద్దపులి సంచరిస్తున్నట్లు ఎఫ్డిఓ రామ్మోహన్ తెలిపారు బుధవారం రోజున ఇందన పెల్లి గ్రామ మామిడి తోటలో పులి ఆవును చంపిన విషయం తెలిసిందే.అందులో భాగంగా గురువారం రోజున ఎఫ్డివో రామ్మోహన్ అటవీశాఖ అధికారులు,హైటికాస్ ప్రతినిధులతో కలిసి అక్కడికి వెళ్లి చూడగా బుధవారం రోజు చంపిన ఆవును మరల పులి వచ్చి తిన్నట్లు గుర్తించారు. అదేవిధంగా పులికాలి అడుగులను గుర్తించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమీపంలోని గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశు కాపరులు అడవిలోకి వెళ్లొద్దని, ప్రజలు భయభ్రాంతులకు గురికావద్దని తెలిపారు.పులి గురించి ఏదైనా సమాచారం ఉంటే అడవి శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హైటికాస్ ప్రతినిధులు ఎఫ్.ఆర్.ఓ లక్ష్మీనారాయణ, ఎఫ్ ఎస్ ఓ లు రవి, హనుమంతరావు, శ్రీనివాస్, తన్వీర్ పాషా,బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్నికల సంబంధిత ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

నస్పూర్, నవంబర్ 27, ప్రజా జ్యోతి : 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు-2025 నేపథ్యంలో ఎన్నికల నిర్వహణపై ఫిర్యాదులు, సమాచారం కొరకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం మొదటి విడత ఎన్నికలలో 90 సర్పంచ్, 816 వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందని, పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కొరకు ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎం సి ఎం సి, ఎం సి సి, ఇతర ఎన్నికల సంబంధిత పర్యవేక్షణ బృందాలను, ఎన్నికల అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజలను ప్రలోభ పెట్టే నగదు, మద్యం, కానుకల పంపిణీ, ప్రచారం, అక్రమ నగదు రవాణా, ఇతర ప్రభావిత అంశాలపై నిఘా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ అంశాలు ఎవరి దృష్టిలో కైనా వచ్చినట్లయితే కంట్రోల్ రూమ్ నం.08736- 250501 లో ఫిర్యాదు చేయవచ్చని, ఇతర ఎన్నికల సంబంధిత సమాచారం కోసం సంప్రదించవచ్చని తెలిపారు.



# మంచిర్యాల జిల్లాల్లో తొలి విడత సర్పంచ్ ఎన్నికల కోసం మొదటి ఫేజ్ నామినేషన్ ప్రక్రియ షురూ...

- దరఖాస్తులను స్వీకరించే కార్యలయాలను పర్యవేక్షించిన జిల్లా ఎన్నికల అధికారి
- మొదటి రోజు 25 దరఖాస్తులు


**మంచిర్యాల ,27,నవంబర్ (ప్రజాజ్యోతి ) :** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ ప్రక్రియ మంచిర్యాల జిల్లాలో సజావుగా జరగడానికి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్ని చర్యలు తీసుకుంటున్నారు . డిసెంబర్ 11 న తొలి విడత గా జరిగే సర్పంచ్ ఎన్నికల కోసం మొదటి ఫేజ్ నామినేషన్ గురువారం నుంచి ( నవంబర్ 27) దరఖాస్తుల స్వీకరణ జిల్లలో ప్రారంభం అయింది . జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ గురువారం మొదటి విడతగా జరిగే ప్రాంతాల లో గల దరఖాస్తుల స్వీకరణ కార్యలయాలను సందర్శించి వివరాలను తెలుసుకుని అక్కడి ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు చేశారు . మంచిర్యాల జిల్లాలో మొదటి ఫేజ్ నామినేషన్ ప్రకారం జిల్లాలో ఉన్న 16 మండలాలలో జరుగనున్న సర్పంచ్ ఎన్నికలకు గాను మొదటి విడతలో దండేపల్లి మండలం తో పాటు హాజీపూర్, జన్నారం ,లక్షట్టిపేట మండలాల్లో గల మొత్తం 90 సర్పంచు , 816 వార్డ్ మెంబర్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ నాలుగు మండలాల్లో గల గ్రామ పంచాయితీల వివరాలు, అలాగే పోటీ చేయాలనుకుంటున్న అబ్యార్తులు, వారి నామినేషన్ లను సమర్పించే కార్యాలయాల వివరాలను అధికారులు తెలిపారు . వివరాల ప్రకారం దండేపల్లి మండలంలో పది చోట్ల దరఖాస్తులను స్వీకరించరున్నారు. నాగసముద్రం, మకులపేట, తాళ్లపేట, రాజుగూడ గ్రామపంచాయతీలకు చెందిన పోటీ చేసే అభ్యర్థులు తాళ్లపేట కార్యాలయంలో వారి దరఖాస్తులను సమర్పించాలి. మేదర్ పేట్, మామిడిపల్లి, కొత్త మామిడిపల్లి వారు మేదరపేట కార్యాలయంలో, లింగాపూర్, గుడి రేవు, అల్లిపూర్ ప్రాంతాల వారు లింగాపూర్ కార్యాలయంలో, పెద్దంపేట, లక్ష్మీకాంతపూర్, వారు పెద్దంపేట కార్యాలయంలో, వెలిగనూరు, కాసిపేట, ప్రాంతాల వారు వెలిగనూరు కార్యాలయంలో, ద్వారక, కొండాపూర్, ధర్మారావుపేట వారు ద్వారక కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలి. అలాగే కొరమి చల్మా , ముత్యంపేట, రెబ్బెనపల్లి, చిలకపూర్ గూడ, గ్రామపంచాయతీ వారు కొరివిచెర్ల కార్యాలయంలో, గూడెం, కన్నెపల్లి, నంబాల గ్రామపంచాయతీ వాళ్లు గూడెం కార్యాలయంలో, నేల్కి వెంకటాపూర్, వందురు గూడా, చింతపల్లి, తానిమడుగు గ్రామ పంచాయతీ వాళ్ళు నేల్కివెంకటాపూర్ తమ దరఖాస్తులను ఇవ్వాలి. అలాగే హాజీపూర్ మండల పరిధిలో ఘడ్ పూర్ , ర్యాలీ, చిన్న గోపాల్ పూర్, నాగారం,



గ్రామపంచాయతీ వారు ఘడ్ పూర్ కార్యాలయంలో, హాజీపూర్, తిక్కనపల్లి, రాపల్లి, గ్రామపంచాయతీల వాళ్ళు హాజీపూర్ కార్యాలయంలో, దొనబండ, బుద్ధి పల్లి ,పెద్దంపేట గ్రామపంచాయతీ వాళ్లు దొనబండ కార్యాలయంలో, కర్ణమామిడి, పడతన్పల్లి, గ్రావ ంపంచాయతీల అభ్యర్థులు కర్ణమామిడి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలి. ఇక జన్నారం మండల పరిధిలో చింతగూడ, రోటి గూడ, మొహమ్మదాబాద్ అభ్యర్థులు చింతగూడ కార్యాలయంలో, పొనకల్, జన్నారం, ధర్మారం అభ్యర్థులు పొనకల్ కార్యాలయంలో, బాదంపల్లి, చింతపల్లి, లింగయ్యపల్లి అభ్యర్థులు బాదంపల్లి కార్యాలయంలో, మురిమడుగు, కలమడుగు, వెంకటాపూర్ అభ్యర్థులు మురిమడుగు కార్యాలయంలో, కిష్టాపూర్, దేవుని గూడా, లాతొర్రే , కమాన్ పల్లి అభ్యర్థులు కిష్టాపూర్ కార్యాలయంలో, కవ్వాల్, హెూస్టెల తండా, బంగారు తండా, కొత్తపేట అభ్యర్థులు కవ్వాల్ కార్యాలయంలో, తపాలాపూర్, సింగరాయపేట, తిమ్మాపూర్, రాంపూర్ గ్రామపంచాయతీ ల అభ్యర్థులు తపాలాపూర్ కార్యాలయంలో, ఇంధన్ పల్లి, రెండ్లగూడ, మర్రిగూడ, తొమ్మిడి గుడిసెపల్లి అభ్యర్థులు ఇంధనపల్లి కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుంది. లక్షెట్టిపేట మండలం పరిధిలో గల చందారం, హనుమంతపల్లి, రంగపేట అభ్యర్థులు చందారం గ్రామపంచాయతీ కార్యాలయంలో, దౌడపల్లి, పోత కొమ్ముగూడెం కొత్త కొమ్ముగూడెం ప్రాంతాల వారు దౌడపల్లి కార్యాలయంలో , గుల్లకోట, మిట్టపల్లి, సూరారం గ్రామపంచాయతీ అభ్యర్థులు గుల్లకోట కార్యాలయంలో, జెండా వెంకటాపూర్, బైరావుపేట్, తిమ్మాపూర్ గ్రామపంచాయతీ అభ్యర్థులు జెండా వెంకటాపూర్ కార్యాలయంలో, పోతేపల్లి, అంకట్పల్లి, లక్ష్మీపూర్ అభ్యర్థులు పోతేపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో, వెంకటరావుపేట్, ఎల్లారం, కొత్తూరు గ్రామపంచాయతీలు అభ్యర్థులు వెంకటరావుపేట్ కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించాలని అధికారులు ప్రకటన విడుదల చేశారు.

## కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన మంత్రి వివేక్ వెంకటస్వామి...

**మందమర్రి, నవంబర్ 27(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో కార్మిక, గనుల శాఖ మంత్రి జీ.వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికార అహంకారంతో అవినీతిలో మునిగిపోయిందని, ఆ అవినీతిని గుర్తించిన ప్రజలు 2023లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల ఓట్ల మెజారిటీతో గెలవడం ప్రజల అభిమానం అని అన్నారు. బి.ఆర్.ఎస్ పాలనలో రాష్ట్రం తీవ్ర అప్పుల భారంలో కూరుకుపోయిందని అన్నారు. బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియా హైప్ కోసం, సర్వేల కోసం 20 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. 2023లో ప్రజలు బి.ఆర్.ఎస్.కు బుద్ధి చెప్తూ ఘోర ఓటమి బహుమానంగా ఇచ్చారని అన్నారు. గ్రాడ్యుయేట్, కాంటోమెంట్ ఎన్నికల్లో కూడా బి.ఆర్.ఎస్ పరిస్థితి మరి దారుణం అని కేటీఆర్ లీడర్‌షిప్ పూర్తిగా ఫ్లాప్ అయింది అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకు అందజేస్తుందని చెప్పారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్రూం, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారు అని అన్నారు. ప్రజా ప్రభుత్వం వస్తే వెంటనే పేదలకు న్యాయం జరుగుతుందని ప్రజలు తమకు అధికారం ఇచ్చారని అన్నారు. దొడ్డు బియ్యాన్ని ఆపి సన్న బియ్యం అందిస్తున్నాం అని వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అఖండ విజయం ఖాయమని, మంచి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఇంకా వేగంగా జరుగుతుందని మంత్రి తెలిపారు. అనంతరం డీ.సీ సీ అధ్యక్షుడిగా నియమితులైన రఘునాథ రెడ్డిని మంత్రి వివేక్ వెంకటస్వామి ఘనంగా సన్మానించారు. నాయకత్వ మార్పు జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని కార్యకర్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మందమర్రి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..



## రైతుల ఖాతాలలో వరిధాన్యం నగదు జమ

....జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య

**మంచిర్యాల ప్రతినిధి నవంబర్ 27 ప్రజా జ్యోతి:** జిల్లాలో 2025-26 సీజన్ కు సంబంధించి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నిబంధనల ప్రకారం నాణ్యమైన వరి ధాన్యాన్ని విక్రయించిన రైతుల వివరాలు ఆన్ లైన్ చేసిన వారి ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. గురువారం జిల్లాలోని ఇటిక్యాలలో మెప్మా ఆధ్వర్యంలో, గుల్లకోటలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించిన రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి



**వాంకిడి నవంబర్ 27 (ప్రజా జ్యోతి):** కొమురం భీం జిల్లా కేంద్రంలోని అన్ని గ్రామాలలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కుల సంఘాల ఆధ్వర్యంలో అందరు పెద్ద ఎత్తున మహాత్మ జ్యోతిబాపూలే మరియు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి వర్ధంతి కార్యక్రమం నిర్వహించాలని కొమరం భీం ఆసిఫాబాద్ మాలి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సెండే వాసు కోరారు.

## సైబర్ నేరాలు మాదకద్రవ్యాలు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత వంటి పలు అంశాలపై ప్రజలకు కళాబృందంచే అవగాహన

**సిర్పూర్(టి) నవంబర్ 27, ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్ ఆదేశాల మేరకు, చింతలమనేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాబా సాగర్ గ్రామంలో ప్రజలకు ఫైబర్ నేరాలు, మహిళల భద్రత,మాదకద్రవ్యాలు, ట్రాఫిక్ నియమాలు, దుష్ప్రచారం ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై పోలీస్ కళాబృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారుచింతల మానేపల్లి ఎస్ఐ నరేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. జిల్లా కళాబృంద సభ్యులు పాటలు, నాటికల రూపంలో సామాజిక సమస్యలపై ప్రజల్లో చైతన్యం కలిగించే ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో పోలీసు కళాబృందం సిబ్బంది రామచందర్, రోహిత్, శ్రీనివాస్, చంద్రశేఖర్, రజిత,సంఘవి, గ్రామస్థులు, మహిళలు, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘనవిజయం సాధించాలి

**మంత్రి వివేక్ వెంకటస్వామి**

**మందమర్రి లో కార్యకర్తలతో కీలక సమావేశం**



**మందమర్రి టౌన్ నవంబర్ 27 ప్రజా జ్యోతి :** మందమర్రి మండలం %దీ%1 కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో కార్మిక గనుల శాఖ మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి కార్యకర్తలతో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి బిఆర్ఎస్ పాలన, ఇటీవల జరిగిన ఎన్నికలు, రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలపై పలు వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికార అహంకారంతో అవినీతిలో మునిగిపోయిందని, ఆ అవినీతిని గుర్తించిన ప్రజలు 2023లో కాంగ్రెస్ పార్టీని గెలిపించారని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి 25 వేల మెజారిటీతో గెలవడం ఎవ్వరూ ఊహించనిదని ఆయన పేర్కొన్నారు.బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం తీవ్ర అప్పుల భారంలో కూరుకుపోయిందని విమర్శించిన మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియా హైప్ కోసం, సర్వేల కోసం 20 వేల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. 2023లో ప్రజలు బిఆర్ఎస్‌ను బుద్ధి చెప్తూ ఘోర ఓటమి చవిచూసేలా చేశారు. గ్రాడ్యుయేట్, కాంటోన్మెంట్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ పరిస్థితి దారుణం. కేటీఆర్ లీడర్‌షిప్ పూర్తిగా ఫ్లాప్ అయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్రూం ఇళ్లను అర్హులకు అందజేస్తోందని చెప్పారు. 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్రూం, ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోయారు. కానీ మా ప్రభుత్వం వస్తే వెంటనే పేదలకు న్యాయం జరుగుతోంది. దొడ్డు బియ్యాన్ని ఆపి సన్న బియ్యం అందిస్తున్నామనివివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అఖండ విజయం ఖాయమని, మంచి అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి ఇంకా వేగంగా జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇటీవల డీసీసీ అధ్యక్షుడిగా నియమితులైన రఘునాథరెడ్డి ని మంత్రి డా. జీ. వివేక్ వెంకటస్వామి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. నాయకత్వ మార్పు జిల్లాలో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మందమర్రి మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్(టి)మండల అరబ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షు లుగా అస్లాంబిన్ అబ్దుల్లా బిన్ హత్రాష





**సిర్పూర్(టి) నవంబర్ 27, ప్రజా జ్యోతి ప్రతినిధి :**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి)మండల కేంద్రంలో అరబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏకగ్రీవ ఎన్నిక ఈ ఎన్నికను అరబ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కన్వీ నర్ ఫైసల్ బిన్ సులేమాన్ సారీ అధ్యక్షతన జరిగిన ఏకగ్రీవ ఎన్నిక ల్లో భాగంగా అరబ్ వెల్ఫేర్ అసోసి యేషన్ మండల కమిటీని నియ మించారు.సిర్పూర్(టి) మండల ప్రెసిడెంట్ గా అస్లాంబిన్ అబ్దుల్లా బిన్ హత్రాష్ ను నియమించారు వీరిని స్వీట్లు తినిపించి, శాలువాతో ఘనంగాసన్మానించి, సత్కరించారు. అనంతరం వైస్ ప్రెసిడెంట్‌గా షేక్ అహ్మద్ బిన్ మొహమ్మద్ అల్ అమౌది,జనరల్ సెక్రటరీగా షేక్ సయీద్ బిన్ అబ్దుల్లా అల్ అమౌదిని నియమించారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా అవద్ బిన్ ముబారక్ బిన్ హత్రాష్,ఒస్మాన్ బిన్ సలామ్ అల్ అమౌది,వసీమ్ బిన్ సలెహ్ బగ్దైస్ సలీమ్ బిన్ సల్మీన్ బిన్ హత్రాష్, సలెహ్ బిన్ సులేమాన్ బిన్ హత్రాష్,షేక్ అంకుష్ అల్ జబ్రి లను నియమించారు.చీఫ్ అడ్వైజర్స్ గా షేక్ సలెహ్ బిన్ సయీద్ అల్ అమౌది,షేక్ సమద్ బిన్ అబుసలెహ్ అల్ అమౌది లను నియమించారు.అసోసియే షన్ జిల్లా కన్వీనర్ ఫైసల్ బిన్ సులేమాన్ సారీ మాట్లాడుతూ అరబ్ వెల్ఫేర్ అసోసియేషన్ అనేది సామాజిక సేవకు అంకిత మైన ఒక సంస్థ అన్నారు.ఈ అసోసియేషన్ ఉద్దేశ్యం అరబ్ కమ్యూనిటీకి విద్య పరంగా ఆరోగ్య పరంగా సేవలు అందించ దంతో పాటు ఉపాధి సామాజిక అభివృద్ధి రంగాలలో నిరుపేదలకు సహాయం చేయడం. సమాజంలో అవసరమైన వారికి తోడ్పాటు అందించి, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం ఈ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం మని అన్నారు.ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ ఫైసల్ బిన్ సులేమాన్ సారీ నాయకత్వంలో ఈ అసోసి యేషన్ మరింత బలపడుతోంది. వివిధ మండలాలలో కమిటీలు ఏర్పాటు చేసి, ప్రతి ప్రాంతంలో కమ్యూనిటీ అభివృద్ధి కార్యక్రమా లు నిర్వహించడం ద్వారా ఈ సంస్థ ప్రజలలో విశ్వాసాన్ని వ్యాప్తి స్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో అరబ్ అసోసియేషన్ కమ్యూ నిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# సలుగుపల్లి కాంప్లెక్స్ లోని ప్రభుత్వ గిరిజనప్రాథమిక పాఠశాలలుసమస్యల వలయం

**చింతల మానేపల్లి:నవంబర్ 27,(ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సలుగుపల్లి కాంప్లెక్స్ లో నిప్రభుత్వ గిరిజన పాఠశాలలు, ఉపాధ్యాయుల, విద్యార్థులకు నానా ఇబ్బందులు సమస్యలు ఉన్నాయని విద్యార్థుల తల్లి దండ్రులు మీడియాను ఆశ్రయించి మాట్లాడుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పాఠశాలాలు అర్కగూడ, మద్దిగూడ, దబ్బాగూడ, అందుగులగూడా, పర్దాన్ నగూడ, బాపూగూడ, గంగారాం గూడా, సలుగుపల్లి, తదితరపాఠశాలలో నీళ్ల వసతి, మరుగుదొడ్లు ప్రహరీ, వంట షెడ్లు,ఇంకేన్నో సౌకర్యాలు లేక ఇబ్బందులు, అవస్థలు పడుతున్నారని విద్యార్థులతల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాలపై అధికారులకు, ఎస్ సి ఆర్ పి కి చెప్పిన పట్టించుకో వడం లేదని అధికారులపై ఆగ్రహించారు. పాఠశాల గ్రాంట్లు వచ్చిన ఉపాధ్యాయులకు తెలియకుండా కాజేస్తున్నారని, పాఠశాలలో జరిగే కార్యక్రమాలకు గ్రాంట్లు వచ్చిన ఇవ్వడం లేదని, పాఠశాలలలో వసతులు శూన్యమని,విద్యార్థులతల్లి తండ్రులు మనోవేదన వ్యక్తం చేశారు. అందుగులగూడా పాఠశాల భవనం నిర్మాణం చేపట్టిన పూర్తికాలేదని, పాత భవనం లో వర్షకాలం లో పగుళ్ళు తెలి ఉన్నందున పాఠశాల నీళ్ళు పడ్డ అందులోనే విద్యా బోధనచేస్తున్నామని, వెంటనే నిర్మాణం చేపట్టిన పాఠశాల భవనం పూర్తి చేయాలని ఉపాధ్యాయులు అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సలుగుపల్లి కాంప్లెక్స్ పాఠశాలలపై పర్యటించి, సందర్శించి పాఠశాల లలో గల సమస్యలు పరిష్కారం చేయాలని, వసతులు కల్పించి విద్యార్థుల భవిష్యత్తు తీర్చి దిద్దాల ని వేడుకొంటున్నాము.

# పదకొండు దాటినా ఖాళీ కుర్చీల దర్శనమే..

కార్యాలయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి విధుల్లో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డిని వివరణ కోరగా, తనకు ఎవరికీ సంజాయిషీ ఇచ్చుకునే అవసరం లేదని, కేవలం జిల్లా కలెక్టర్ కు మాత్రమే సమాధానం చెప్పగలనని నిర్లక్ష్యధోరణితో ఆయన సమాధానం ఇచ్చారు.

